A

అడల్ట్స్ ఓన్లీ

# ప్రణయోత్సవం

దాట్ల నారాయణమూర్తి రాజు

జౌజికాయ, జాపత్రిల్ని ముద్దగా చేసి శ్రీగంధం,
పసుపు కలిపి వంటికి నిండు ా పట్టించి బాత్రూమ్‌లో
పీటమీద కూర్చుంది నీలాం. న.

''అలా పావుగంటసేపు కూర వంట్లో వేడంతా దిగిపోద్ది.
వేణ్ణీళ్ళు తెస్తాను'' పెరట్లో వేణ్ణీళ మరగిస్తున్న మేనత్త సుంద

ఒక్కసారి నీలాంజన మనసు చివుక్కుమంది. గుండుసూదులు నేరుగా గుండెల్లో గుచ్చుకున్నట్లుగా ఉంది.

''ఇద్దరిలోనూ లోపం లేదు'' నెమ్మదిగా అంది నీలాంజన.

''సరదాకు అన్నానులేవే. మా ఆడపడుచుకి నలభై ఏళ్ళకు పుట్టాడో నలుసు. అందరూ నీ మనవడా...మనవడా అంటే సిగ్గుపడిపోయి వీధి గుమ్మంలోకి వచ్చేదికాదు'' అంది మేనత్త.

ఆ మాటకి పెద్దగా నవ్వింది నీలాంజన. కానీ ఆ నవ్వు మనసులో బాధకు వెన్నలాంటి పూత



రమ్మ పెద్దగా అరుస్తూ చెప్పింద

అయిదు రోజులైంది నీలాంజన ఽ ట్టింటికి వచ్చి.

పెళ్లయి హైదరాబాద్ వెళ్లిపోయ అయిదేళ్ళ తరువాత దీపావళి
పండక్కి ఇదే రావడం. పాతకాలపు ప టూరు. అదే ఊళ్ళో పుట్టిన నీలాం
జన అక్కడే ఆడుకుంది.

ఇర్వై రెండేళ్ళ నీలాంజన అడవి తేనెతో చేసి తేనెబొమ్మలా వుంటుంది. తురాయి పూలతో
నేసిన పూలబాణంలా వుంటుంది. వాగర్థవంత్వ ఆడపిల్లల్లోని లాలిత్యానికి, మాధుర్యానికీ
భాష్యం పలికే కలల వాకిళ్ళు కళ్ళు. సముద్రపు రటాలతో పోటీపడే నీలి కురులు.

బాత్‌రూమ్ తలుపు దబ్‌మని చప్పుడైతే త లున తల తిప్పి చూసింది నీలాంజన.

ఇత్తడి బకెట్లో వేడినీళ్ళతో లోపలికొచ్చింది నత్త. బకెట్‌ను పక్కనపెట్టి కుంకుడు పులు
సును కలుపుతూ తదేకంగా నీలాంజన వేపు చ

''నాకే కనుక కొడుకు వుంటే నిన్నీపాటికి ప గురు పిల్లల తల్లిని చేసేవోడు'' అంది.

మాత్రమే.

అయిదురోజుల క్రితం పుట్టింట్లో అడుగుపెట్టగానే పలకరించడానికి వచ్చిన చిన్ననాటి స్నేహితులు వేసిన ప్రశ్నలు ఒక్కసారి ఆమెకు జ్ఞాపకం వచ్చాయి.

''అదేమిటి నీలూ...మేమందరం ఇద్దరు ముగ్గురు పిల్లలకు తల్లులమైపోయి ముసలమ్మల్లా అయిపోతే నువ్వింకా నిగనిగలాడిపోతున్న తాటిపండులా వున్నావే'' అది తన అందానికి ప్రశంసే అయినా తన మనసుకి కాదన్న విషయం నీలాంజనకు తెలుసు. మిత్రురాళ్ళ మధ్య వర్షంలో తడుస్తున్న తమలపాకులా కూర్చుండిపోయిందామె.

''పిల్లలు వద్దనుకున్నారా...లేక'' ఆగిపోయింది మిత్రురాలు సుజని.

ఎట్టకేలకు చెప్పలేక చెప్పింది.

"ఆయనలోనూ, నాలోనూ లోపంలేదు. డాక్టర్లు చెప్పారు. ఆయనకు పిల్లలంటే చాలా ఇష్టం. కానీ దేవుడు కరుణించలేదు'' బాధగా అంది నీలాంజన.

"ముసల్దానివా, ముడగదానివా...పుడతారు తొందరేముంది. పుట్టనంతవరకు పుట్టలేదని, పుట్టాక పుట్టారని...పిల్లల బాధపడలేకేగదా నేను ఆపరేషన్ చేయించుకుంది'' సుజని అనునయించడానికి ప్రయత్నించింది.

మిత్రురాళ్ళే కాదు, తోటికోడళ్ళు, వదినెలు, సరసాలనా పరోక్షంగా అనే మాటల్ని భరించలేకపోతోంది నీలాంజన.

వచ్చిన రెండోరోజు రాత్రి భర్త శ్రీపతితో అందరూ ఎలా అంటున్నారో చెప్పుకొచ్చింది. ఆ క్షణంలో పాలిపోయిన ముఖంతో చూశాడు శ్రీపతి.

"చూడు...ఎప్పట్నుంచో రావాలనుకుంటున్నాం. వచ్చాం. ఇలాం టి పల్లెటూళ్ళలో కొంత మంది నగల గురించి అడుగుతారు. కొంతమంది పిల్లల గురించి అడుగుతారు. యూ ఆర్ ఆల్సో గవర్నమెంట్ ఎంప్లాయ్. యూ ఆర్ ఆల్సో డీలింగ్ విత్ పీపుల్. ఇవ్వన్నీ పట్టించుకోకు. మనసును ప్రశాంతంగా వుంచుకో. డాక్టర్ చెప్పింది కూడా అదేకదా. పుట్టింటి సంతోషాన్ని అనుభవించు'' సానునయంగా, అనుభవైకవేద్యంగా కనెప్పల మీద ముద్దుపెడుతూ చెప్పాడు శ్రీపతి.

ఆధునిక సమాజంలో మానసిక ప్రశాంతత లోపిస్తోంది. వేగం నిండిన మానవ ప్రయాణం మనిషిని నిర్వీర్యుణ్ణి చేస్తోంది. మనోవాంచల్యం, బెంగ [illegible]లే జీవితంలో ఏ విషయంలోనైనా లోటు అపశృతిగా మిగులుతుంది.

"ఊరంతా కొప్పు, జుత్తు ముడివిప్పు. కుంకుడు పులుసు పొయ్యాలా వద్దా'' అంది మేనత్త. ఎడం చేత్తో జుత్తు ముడిని విప్పింది నీలాంజన. పాయలు పాయలుగా విడిపోయిన ఆ నల్లటి జుత్తు, ఆమె తెల్లటి వీపుమీద మేఘశకలంలా ప్రాకింది.

కుంకుడు పులుసును పోసి జుత్తును రుద్దుతోంది మేనత్త.

"మీ పట్నంలో అపార్ట్‌మెంట్స్ గొడవ ఎక్కువైపోయిందే. మీ జీవితం కుంచించుకుపోవడం లేదూ. డబ్బులు కోసం మీరు పడే తాపత్రయం మనసును చంపెయ్యడంలేదూ. మీ హైదరాబాద్‌లో గంధం రాసుకోడాలూ, కుంకుడు పులుసూ...ఉన్నాయా...అంతా పాంపులే కదా'' అడిగింది మేనత్త సుందరమ్మ.

"ఆరు రోజులూ హడావుడి. ఆఫీసులో పాలిటిక్స్. ఏడోరోజు బద్ధకం. హోటల్నుంచి క్యారేజ్ తెప్పించుకోవడం లేదా హోటల్‌కి వెళ్ళడం. పల్లెటూళ్ళలో ప్రశాంతత మాకెక్కడా దొరకదు'' అంది నీలాంజన.

"పట్నాల్లో బతికేకన్నా అడవుల్లో బతికితే హాయి. అక్కడ తృప్తి అయినా వుంటుంది'' అంటూ మేనత్త నీలాంజన జుత్తును పట్టి పట్టి రుద్దుతోంది.

ఆ రోజు సాయంత్రం–

మసక మసక చీకట్లను చీల్చుకుని ఊరంతా దీపాల తోరణంలా తయారవుతోంది.

బెడ్‌రూమ్‌లో నిలువెత్తు అద్దం ముందు నిలబడి వెనక్కి ముందుకు తిరిగి తన అందాల్ని చూసుకుంటూ మురిసిపోతూ బ్రా, జాకెట్టు వేసుకుని లంగా కట్టుకుని పండక్కి పుట్టింటివారు పెట్టిన ఎర్రంచు జరీ తెల్లచీరను కట్టుకుంది. గంధపు వాసనతో ఒళ్ళంతా దూదిపింజలా తేలికగా వుంది. ఊపిరి పీలుస్తున్నప్పుడల్లా కదిలే అవయవాల కదలికల్లో, అనుభవాల్ని నెమరు వేసుకుంటున్న వయసు.

మేడమీద బావలతో పేకాట ఆడుతున్న భర్త శ్రీపతి పేలుస్తున్న జోకులు, మిగతా మగవాళ్ళంతా ఫెళ్ళుఫెళ్ళున నవ్వుతున్న నవ్వులు వినిపిస్తున్నాయి.

"అవునూ...అమ్మవారి గుడి దగ్గర ఇప్పుడు కంచుకోత్సవం. అదే రవికల పండుగ జరుగుతోందా'' ఢిల్లీ పెద్ద బావ ఎవర్నో అడుగుతున్నాడు.

"ఇప్పుడు జరిగితే ఈపాటికి మనకు తెలీదా. మనం అసలు ఊళ్ళోకెళ్ళేనే కదా. మనవరాలికి పెళ్ళి చేసే వయసు. రవికల పండుగ గురించి నీకెందుకు బావా'' రెండో అన్నయ్య గొంతు విప్పింది.

"నాన్నా...మనసుకి వయసేమిట్రా నా పెళ్ళయిన కొత్తలో కంచుకోత్సవం ఎంత గొప్పగా జరిగేదో తెలుసా'' పాత జ్ఞాపకాలను చెప్పుకొస్తున్నాడు పెద్దబావ.

ఆసక్తిగా చెవి రిక్కించి వింటోంది నీలాంజన.వంట గదిలోంచి తోడికోడళ్ళు, వదినలు, అమ్మ, మాట్లాడుకుంటున్న మాటలు వినబడుతున్నాయి.

పెళ్ళికాక ముందు చాలాసార్లు కంచుకోత్సవం గురించి వింది నీలాంజన. దీపావళి రోజు నాడు ఆడవాళ్ళందరూ అమ్మవారికి పూజలు చేసి పుష్కరిణిలో స్నానంచేసి రవికలు విప్పి ఆ నీళ్ళల్లో పడేస్తారు. వయసైన మగవాళ్ళు నీళ్లల్లో తేలివచ్చే ఆ రవికల్ని తీసుకుని వాటి మీదున్న గుర్తుల ప్రకారం ఆ యువతులతో ఆ రోజు రాత్రి నాలుగో జామువరకూ శృంగారపరంగా కాలక్షేపం చెయ్యడాన్ని కంచుకోత్సవం అంటారు.

కొన్ని వందల సంవత్సరాల క్రితం దక్షిణాదిలో స్త్రీలు అమ్మవారి పేరు మీద జరుపుకునే వేడుక ఇది. భాగవతంలో శ్రీకృష్ణుడు గోపికల రాసలీలల ఘట్టానికి ఆ కాలంలో వున్న వేడుకే ప్రేరణ అని అంటారు. తర్వాత శ్రీకృష్ణదేవరాయల కాలంలో కంచుకోత్సవాన్ని బహిరంగ ఉత్సవంగా జరుపుకునేవారన్న దానికి 'ఆముక్తమాల్యద' కావ్యం ఆధారం.

సాంబ్రాణి పొగతో గదిలోకొచ్చింది మేనత్త సుందరమ్మ. ఆ వాసనకు మెత్తని నరాలన్నీ చిట్లిపోతున్నట్లుగా ఉన్నాయి.

"అత్తా! రవిక పండుగ ఇప్పుడు జరుగుతోందా?'' ఆసక్తిగా అడిగిన ప్రశ్నకు నీలాంజన కళ్ళల్లోకి సూటిగా చూసింది మేనత్త.

ఒక్కక్షణం ఆమె జవాబు చెప్పలేదు.

గదంతా ధూపం వేస్తూ కలయతిరుగుతూ–

"ఎందుకు జరగదు. ప్రతి ఏడాదీ జరుగుతోంది రహస్యంగా. కొన్నాళ్ళపాటు కొంతమంది అభ్యంతరం చెప్పడంతో ఆ వేడుక ఆగిపోయింది'' చెప్పిందామె.

"ఏం?'' అడిగింది నీలాంజన.

"తరాలు మారిపోతున్నాయి కదా. పెళ్ళయిన ఆడ, మగ బహిరంగంగా కలుసుకుంటే సమాజం ఒప్పుకుంటుందా. అందుకే...''

"మరి ఒకప్పుడు ఎందుకు ఒప్పుకున్నారు?''

"ఒకప్పుడు మన దేశంలో బహు భార్యత్వం ఎక్కువగా వుండేది. కట్టుకున్న భార్యలకే కాకుండా ఉంచుకున్న భార్యలక్కూడా పిల్లలు పుట్టకపోవడం, పుట్టినా వంశోద్ధారకుడు పుట్టకపోవడం వల్ల ఆయా భార్యాభర్తల్లో సంతోషం కరువయ్యేది. అందుకు అమ్మవారి పూజలు చెయ్యడం, వరసయ్యేవారితో కలిస్తే అమ్మవారు కరుణిస్తుందని నమ్మడం జరిగేది.''

"మరి భార్యాభర్తల మధ్య...'' నీలాంజన ప్రశ్న అర్ధమైంది మేనత్తకు.

"అది ఒకప్పుడు ఆచార వ్యవహారాల్లో ఒక భాగం. అక్కడ అనుభవానికేతప్ప అనుమానానికి ఆస్కారంలేదు'' చరిత్రను చెప్పుకొచ్చింది మేనత్త.

నీలాంజనకు ఆ కంచుకోత్సవంలో పాల్గొనాలని వుంది. భర్తకు తెలిస్తే... ఎలా తెలుస్తుంది? ఎందుకంటే కట్టుబాటు ప్రకారం ఒకర్ని ఒకరు పోల్చుకోలేని చీకట్లో కలుసుకుంటారు. కంచుకోత్సవం జరిగిన మర్నాటి నుంచి ఆ విషయం ఎవరూ మాట్లాడకూడదు. వ్యక్తుల గురించి తెలిసినా ఫలితం ఎలా వున్నా అదొక అమ్మవారి కృపలో భాగం కాబట్టి అంతా పవిత్ర రహస్యం.

భర్తమీద తనకు సంశయం లేకపోయినా ఈ కంచుకోత్సవంలో తను పాల్గొంటే అమ్మవారి

## నాచురల్ వయాగ్రా



సెక్స్‌ని ప్రేరేపించే పదార్థాలు కొన్ని వున్నాయి. వీటిల్లో ఉండే జింక్ సెక్స్ హార్మోన్స్‌ను ఉత్పత్తి చేస్తుంది. జింక్ లోపం ఏర్పడితే సెక్స్ మీద ఆసక్తి సన్నగిల్లుతుంది. మాంసం, గ్రుడ్ల నుంచి జింక్ లభిస్తుంది. మరి శాకాహారులేం చేయాలనేగా సమస్య. ఇలాంటివారు నువ్వులు, గుమ్మడి విత్తనాలు, ఆకు కూరలు, బఠానీలు, చిక్కుళ్లు ఎక్కువ తీసుకోవాలి.

దయవల్ల సంతానం కలగవచ్చేమో? ఆ ఆలోచన ర ే నీలాంజన మనసు విప్పిన నెమలి పురిలా అయిపోయింది.

"ఆ ఉత్సవంలో పాల్గొనడం ఎలా?" అడిగింది ాంజన.

"రాత్రి పదిగంటల సమయంలో ఎవరికీ చెప్పకు ా అమ్మవారి గుడికెళ్లాలి. పుష్కరిణిలో స్నానం చేసి అమ్మవారి కుంకుమను ధరించి మనసు కోరికను నెరవేర్చమని ప్రార్థించి పుష్క రిణి ఘాట్ దగ్గర..." చెప్పింది మేనత్త.

ఇరవై, నలభై మధ్య వయస్కులు ఆ ఉత్సవంల ల్గొనవచ్చు. ఎవరితోనూ ఆ విషయం చెప్పకూడదు. ఎవరూ అభ్యంతరం పెట్టకూడదన్నది ియమం.

మేనత్త వెళ్లిపోయాక చాలాసేపు ఆలోచించింది ాంజన. పావుగంట తర్వాత ఇంటిల్లి పాదీ వరండాలోకొచ్చారు. దీపావళి సంరంభం గంట నడిచింది. భోజనాల తతంగం మరో గంటసేపు. ఆ తరువాత మగవాళ్లందరూ మళ్లీ డా మీద పేకాటలో పడ్డారు. ఆడవాళ్ళు, పిల్లలూ గదుల్లోకి వెళ్లిపోయారు. తలనొప్పిగా వుందని ్రతో చెప్పి గదిలోకి వెళ్లిపోయిన నీలాం జనకు మెత్తటి పరుపు ముళ్ళకంపలా ఉంది.

ఆమె చూపులు గోడ గడియారమ్మీదే ఉన్నాయి.

రాత్రి పదిగంటలు. ఎక్కడా వెలుగులేని చీకటి ి. గదిలోంచి బైటకొచ్చి నలువేపులా చూసింది. ఎక్కడినుంచో అస్పష్టంగా మాటలు విన్ ్నాయి. గబగబా ఇంట్లోంచి వీధిలోకొ చ్చింది. గుత్తులు, గుత్తులుగా రాలుతున్న మల్లెమ్మ మంచు...మంచు.

ఊరంతా చల్లగా వుంది. నీలాంజన వళ్ళు వేడిగా ంది. అమ్మవారి గుడికి చేరడానికి ఇరవై నిముషాలు పట్టింది. విశాలమైన అమ్మవారి గుడి. ఆ క పుష్కరిణి. మసక మసక వెలుగుల్ని పరచుకుని ప్రవహిస్తున్న నీటి పాయలు.

అటూ ఇటూ చూసింది నీలాంజన. చీకట్లో ఏ అస్పష్టపు ఆకారాలు. చెట్లా? మను ష్యులా?

నెమ్మదిగా ముందుకు కదిలింది. పుష్కరిణి మెట్ల ొక్కొక్కటీ దిగి నీళ్లల్లో పాదం మోపింది. మంచు వర్షంలో వళ్లంతా తడిసి ఆవిరైపోతున్న దృశ్య ఎక్కడో జలదరింపు.

తలస్నానం చేసి అమ్మవారికి దండం పెట్టుకుని ుంకుమ బొట్టు పెట్టుకుని వెనక్కొచ్చి పుష్కరిణి గట్టుమీద స్తంభం పక్కన నుంచుంది.

ఒక్క మనిషి అలికిడీలేదు. గుసగుసలుగానీ, గా ు సవ్వడిగానీ లేదు. కంచుకోత్సవంలో పాల్గొనే యువతులు బంగారు ఆభరణాల్ని ధరించక దన్నది నియమం. తను మేనత్త చెప్పి నట్టు బంగారు ఆభరణాల్ని తీసేసిందిగానీ కుడిచే న్న బంగారు ఉంగరాన్ని తియ్యడం మరచిపోయింది.

ఉంగరానికేమైంది? శృంగారానికి అడ్డుకాదుకదా అనుకుందామె ఎదురుగా ఉత్తరం దిశ వేపు చూస్తూ. రకరకాల ఆలోచనలతో పది నిముషాల డిచిపోయాయి. జాకెట్టు తీసి నీళ్లల్లోకి వెయ్యడానికి నిశ్చయించుకుందామె. ఆమె కుడిచేతి ్ళు జాకెట్ బటన్స్ మీదకెళ్లాయి. టప్ టప్‌మని బటన్స్ చప్పుడు. ఆ చప్పుడు పున్నాగ ప్వుల మొగ్గల్ని అదుముతున్నప్పుడు వినిపించే చప్పుడులా ఉంది.


వంటిమీంచి బిగుతైన జాకెట్‌ను తీస్తున్నప్పుడు ి ఒక్కసారిగా ఆమె గుండెలకు తగిలి మూర్ఛపోయింది. ఆమె చేతిలో ఇప్పుడు పావురంలా ంది జాకెట్టు. అటూ ఇటూ చూసి గబు క్కున నీళ్ళల్లో పడవేసింది. జాకెట్టు నీటిపాయల మీద లుతూ ఉత్తరపు దిశగా పయనిస్తోంది. సగం దూరం వరకే జాకెట్టు వెళ్లడం కన్పించిందా మెకు. తర్వాత చీకటి...

నీలాంజన మనసులో మొగలిరేకులా గుచ్చు కుంటున్న మధురమైన భావన.

పది నిముషాలు గడిచాయి

ఉత్తరం దిశ పుష్కరిణి గట్టు పక్కనున్న చెట్టు చాటు నుండి ఒక వ్యక్తి మెట్లమీదకొచ్చి ఒంగొని నీళ్లల్లో తేలుతూ వస్తున్న జాకెట్‌ను అందుకుని చీకట్లో నీలాంజన దిశగా నడుచుకుంటూ వస్తు న్నాడు.

అతను తనకు తెల్సినవాడా? కాడా? కళ్లని సూర్యకాంతం పువ్వుల్లా చేసుకుని చూస్తోంది నీలాంజన.




అతను నెమ్మది నెమ్మదిగా మన్మథుని తమ్ముడిలా నడుచుకుని వచ్చి జాకెట్టును ఆమెకు చూపించి గట్టిగా కౌగలించుకుని వళ్లంతా ముద్దులతో నింపేస్తున్నాడు. చేయి పట్టుకుని పక్క నున్న తమలపాకు తీగల చాటుకి తీసుకెళ్లాడు. చిక్కటి చీకటి ఇసక నేలమీద నీలాంజన. మొదట అర్ధనగ్నంగా, తర్వాత నగ్నంగా.

అలలా రేగిన కాంక్ష, తుపానులా మారి సృష్టించిన ప్రణయ బీభత్సానికి ప్రకృతికాంత సిగ్గుపడిపోయి ముఖాన్ని మసకమబ్బుల్లో దాచుకుంది. వాత్స్యాయనుడికి కూడా అందని వైభవ మదనోత్సవం.

ఎన్ని జాములు గడిచాయో తెలీదు. ఒక్కసారిగా మెలకువ వచ్చింది నీలాంజనకు. అటూ ఇటూ చూసింది. అతను లేడు. హిమ సమూహం మధ్య దీపకళికలా ఆమె. మంచుతాకిడికి మంట పెడుతున్న నక్షత్రాలు. పది నిముషాల తరువాత జాకెట్టు వేసుకుని చీర కట్టుకుని భారంగా లేచి అమ్మవారి గుడి ముందుకొచ్చి మరొకసారి దండం పెట్టుకుని ఆమెలాగే అలసి పోయి మగత నిద్రలో వున్న చెట్ల, లతల మధ్యనుంచి నడిచి ఇంట్లోకొచ్చింది. ఇంట్లో బెడ్‌రూమ్‌లో పందిరి మంచమ్మీద భర్త మంచి నిద్రలో వున్నాడు. ఆ పక్కనే పడుకుంది.

తీపి భావనల్ని పక్కకు తోసేసి కళ్లమీదకు నిద్రను తెచ్చుకోవడానికి శతధా ప్రయత్నిస్తోం దామె. సరిగ్గా ఆ సమయంలో కుడిచేయి రెండో వేలిని తడిమి చూసుకున్న ఆమె ఒక్కసారిగా అధాటున లేచి కూర్చుంది. ఆ వేలికున్న బంగారు ఉంగరంలేదు. చాలాసేపు మదనపడింది. ఆ మదనాన్ని కప్పేస్తూ, కమ్మేస్తూ మెత్తని మత్తయిన నిద్రలోకి జారిపోయింది నీలాంజన.

★★★

మర్నాడు అంతా మామూలుగానే వుంది. సాయంకాలం అమ్మవారి దర్శనం కోసం గుడికి వచ్చినట్లుగా వచ్చి ఉంగరం కోసం వెతికిన నీలాంజనకు నిరాశే ఎదురైంది.

మూడ్రోజుల తర్వాత బంధుమిత్రులు సాగనంపగా ఆ ఊరికి వీడ్కోలు పలికింది నీలాం జన భర్తతోపాటు.

రెండునెలల తరువాత నీలాంజనకు ఒకరోజు నీరసంగా ఉంటే డాక్టర్ దగ్గరకు తీసుకె ళ్లాడు భర్త శ్రీపతి. పరీక్షలన్నీ అయ్యాక డాక్టర్ చెప్పిన విషయానికి ఉబ్బితబ్బిబ్బయిపోయిం దామె. ఒక్కసారిగా ఆమె మనసులో కంచుకోత్సవం నాటి అనుభవం గుర్తుకొచ్చింది.

నీలాంజనకు నెలలు నిండుతున్నాయి. కానీ మనసులో ఎక్కడో, ఏదో అపరాధ భావన. నిజాన్ని భర్తకు చెప్పెయ్యాలని నిశ్చయించుకుందామె.

ఆ రోజు సాయంకాలం స్నానంచేసి దీపావళికి పుట్టింటివారు పెట్టిన పట్టుచీర కట్టుకుని, జాకెట్ వేసుకుని జడలో మల్లెలు తురుముకుంటున్న సమయంలో కప్‌బోర్డులో భర్త దుస్తుల కింద కనబడిన తన బంగారు ఉంగరాన్ని చూసి ఒక్కసారిగా స్థాణువై పోయింది నీలాంజన.

గబుక్కున ఆ ఉంగరాన్ని చేతుల్లోకి తీసుకుని ఆలోచనల్లో పడిపోయింది. ఆ ఉంగరం ఇక్కడికెలా వచ్చింది? భర్తకంతా తెలిసిపోయిందా? ఏదో తెలీని బెంగ, భయం.

సరిగ్గా అదే సమయంలో గదిలోకొచ్చిన భర్తవేపు బేలకళ్లతో చూసింది. అతను ఆమెను, ఆమె చేతిలోని ఉంగరాన్ని చూసి చిన్నగా నవ్వి ఆ ఉంగరాన్ని ఆమె వేలికి తొడిగి అసలు విషయం చెప్పాడు.

సారాంశం ఏమిటంటే ఆ రవికల పండుగ, అదే కంచుకోత్సవం ఇప్పుడేం జరగడంలేదు. ఆ ఊళ్ళో ఆ సంప్రదాయం పదేళ్ళక్రితమే అంతరించిపోయింది. అయిదేళ్లయి భర్తతో సుఖంగా సంసారం చేస్తున్నా తనకు పిల్లలు కలగలేదని మానసికంగా కృశించిపోతున్న నీలాం జన కోసం మేనత్త సూత్రధారిగా కంచుకోత్సవం నాటకం ఆడారు. అందులో పాత్రధారులు ఇద్దరే. శ్రీపతి, నీలాంజన.

అసలు విషయం తెల్సుకున్న నీలాంజన మనసులో బెంగ క్షణకాలంలో మటుమాయమై పోయి ఆ స్థానంలో చెప్పలేని సంతోషం వెల్లివిరి సింది. అమ్మవారితోపాటు మేనత్తను కూడా మన సులోనే తల్చుకుని నమస్కారాలు చేసింది.

ఆలుమగల ప్రణయం ఎప్పుడూ కాంక్షా పూరితంగానే కాకుండా స్వేచ్ఛాపూరితంగా కూడా వుంటేనే కోరిక పండుతుంది. అందుకే చరిత్రలో ప్రణయోత్సవాల రూపకల్పన జరి గింది. ★